## కామదహనంపై తమిళుల వింత ఆచారం

హైదరాబాద్, మనిషిని మహానీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషి మనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకో గలిగిన వారు మనుషులలో మహానీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తర ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోలీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది.


# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :19 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 14-03-2025 | పేజీలు:4 వెల: 2.00


## విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఒక్క పూట బడులపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు..



హైదరాబాద్,తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండనుంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఒక్క పూట బడులపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు ఇచ్చింది. . 2025 మార్చి 15వ తేదీనుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు పాఠశాలు ఉంటాయని వెల్లడించింది. 12:30 మధ్యాహ్న భోజనం అందిస్తారని తెలిపింది. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి. అయితే.. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు కొనసాగే పాఠశాలల్లో మాత్రం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో సూచించారు.కాగా సెలవుల కోసం విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి సెలవులు ప్రకటించి.. తిరిగి జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు సమాచారం.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి.. రాజకీయాలపై మనసులో మాట

హైదరాబాద్,బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. పంటలు ఎండిపోయినా, ప్రజల ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారని మండిపడ్డారు. గురువారం ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. పలు అంశాలపై మాట్లాడారు. తొలుత ఎమ్మెల్సీ టికెట్ల వ్యవహారంపై మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు అమలు చేసి చూపిస్తున్నామని గుర్తు చేశారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.అందులో భాగంగానే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌లకు ఎమ్మెల్సీ సీట్లు ఇచ్చామన్నారు. చాలామందికి డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చిన విషయాన్ని వివరించారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న ఆయన, తాను ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు.కేంద్ర కేబినెట్‌లో ఉన్న ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారని మనసులోని మాట బయపెట్టారు సీఎం. కానీ, తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు సీఎం. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందన్నారు. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణలో ఏప్రిల్లో మూడు రోజులపాటు భారత్ సమ్మిట్ నిర్వహించాలని అనుకుంటున్నాము.ఏప్రిల్‌లో మూడు రోజులపాటు తెలంగాణలో భారత్ సమ్మిట్ నిర్వహించాలని అనుకుంటున్నామని తెలిపారు సీఎం. దీనికి 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానించామని, అందుకు విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలన్నారు. అందుకోసమే విదేశాంగ



శాఖ మంత్రిని కలిసినట్టు తెలిపారు.ఇక త్రి భాషా విధానంపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు సీఎం రేవంత్. దీనికి బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్ మా వైఖరి చెబుతామన్నారు.బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు సీఎం రేవంత్ . పంటలు ఎండిపోయినా, ప్రజల ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారని మండిపడ్డారు.పన్నులు వసూళ్లలో తెలంగాణ..

దేశంలో మొదటి స్థానంలో ఉందన్నారు

ఈనెల 22న చెన్నైలో ఏర్పాటు చేసిన సమావేశానికి తమను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు సీఎం. డీలిమిటేషన్ కారణంగా జరిగే నష్టం, భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయించడానికి రమ్మని అడిగారని గుర్తు చేశారు. పార్టీ అనుమతి తీసుకున్న తర్వాత ఆ సమావేశానికి హాజరవుతామన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర పన్నుతున్న కుట్రను తిప్పికొట్టడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే



అమరావతి, మార్చి 13: ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

రాష్ట్ర విభజన సమయంలో..

ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు.

ఓ వ్యక్తి ఈగోకు..

2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు.

విద్యుత్ వ్యవస్థపై వైసీపీ వేసిన భారం..

టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

ప్రతీ ఇంటిపై సోలార్ ఫలకాలు...

విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు.

## బీజేపీ దక్షిణాదిపై పగబట్టినట్లు వ్యవహరిస్తోంది..

న్యూఢిల్లీ,మార్చి13: కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఎసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ



సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమవేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి13: తెలంగాణ అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరఫున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని అధికార పార్టీ సభ్యులు గట్టిగా డిమాండ్ చేసారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభరు 15 నిముషాలు వాయిదా వేశారు. అంతకుముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పుపడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు.రైతు భరోసా ఎప్పుడిచ్చారు,రుణమాఫీ ఎక్కడ చేశారు. ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు. గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్దాలు చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు.జగదీష్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దళితుడిని సీఎం చేస్తామని బీఆర్ఎస్ చేసిందా? మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిందా?ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పూర్తి చేసినవేనన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. మీరు పదేళ్లలో చేయలేనిది..తాము 14 నెలల్లో చేశామని కోమటిరెడ్డి అన్నారు.

## నోరు అదుపులో పెట్టుకోండి... కేటీఆర్, హరీష్ లకు కాంగ్రెస్ విప్ వార్నింగ్

హైదరాబాద్,బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు నోరు అదుపులో పెట్టుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర ఆయన మాట్లాడుతూ.. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అన్నారు.. కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు.. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారు.. తెలంగాణలో ముఖ్యమంత్రి పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదు.. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి.. మీ కుటుంబంలో నాలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు అని ఆయన ఆరోపించారు.అందుకే ప్రజలు మీ స్టేచర్ ని దింపి.. సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు.. హరీష్ రావు మీ నోరుని అదుపులో పెట్టుకోండి.. ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరూ చూసుకుంటూ ఊరుకోరన్నారు. 10ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా.. ఈరోజు 18గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలని అది శ్రీనివాస్ హెచ్చరించారు.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ%ే% హరీష్ రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచేలా మాట్లాడుతున్నారన్నారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారు.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తున్నది.. మీరు ప్రజా ప్రతినిధుల లెక్క వ్యవహరిస్తలేరు పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే మీకు విలువలేదు.. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు సీఎం గురించి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిని 15నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదు.. మీలా దొంగ దీక్షలు చేయలేదు.. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదనే విధంగా



మేము చేయలే.. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో.. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండని బీర్ల ఐలయ్య చెప్పుకొచ్చారు.ఇక, హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ.. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయని బీర్ల ఐలయ్య తెలిపారు. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం.. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం.. ఇది చూసి ఓర్వలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు.. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు.. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు.. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

న్యూయార్క్,అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్‌అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

# ఓటర్ల జాబితాపై ఇసి స్పందన

న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల పక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే ఇసి దిద్దుబాటు చర్యలకు దిగింది. పార్లమెంట్‌లో కూడా సోమవారం విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించి.. ఎన్నికల పక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల పక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది. పార్టీలతో సీఈవో, డీఈవో, ఈఆర్‌వోలు సమావేశం కావాలని.. ఆ సమయంలో వారు అందించే సమస్యలు, కీలక సూచనలను స్వీకరించి దానిపై నివేదిక ఏర్పాటు చేసి కమిషన్‌కు సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. వివిధ రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఈసీ స్పందించింది. ఆయా స్థాయిలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తాజాగా కోరింది.

# డంకీ మార్గంలో వెలుతూ మృత్యువాత

అహ్మదాబాద్,అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ సహాయం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారిగుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

# భావి ముఖ్యమంత్రి లోకేషేనా ?

హైదరాబాద్,"కలిసి వుంటే కలదు సుఖం" ఇది ఏపీలో కూటమి నేతలు బయటకు చెబుతున్న మాట. దానిని ఎవరు కాదనేది లేదుగాని.. కానీ సంకీర్ణంలో భాగస్వాములు తమ స్థానం బదులు నాయకత్వ స్థానం లో ఉన్న భాగస్వామి తన స్థానాన్ని ఖరారు చేసుకునే దిశగా పావులు కదపటాన్ని అంగీకరిస్తారా అన్నది ప్రశ్న. ఆంధ్ర ప్రదేశ్ ప్రతేక పరిస్థితుల్లో తెలుగుదేశం తన స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేస్తే భాగస్వాముల స్పందన ఎలా ఉంటుంది అన్నది మరో ప్రశ్న. ఆంధ్రప్రదేశ్ లో ఎవరు అంగీకరించినా అంగీకరించక పోయినా ఎన్డీయే కూటమి అధికారం లో ఉన్నది అన్నది వాస్తవం. కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపి ఏ పార్టీకి ఆ పార్టీ సొంతంగా ఎదుగటానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు అన్నది కూడా వాస్తవం. ఒకరి గొంతులు ఒకరు కోసుకోవడానికి సిద్ధం అయి కూడా కలిసుండటం సాధ్యమా.? అన్నది ఇంకో ప్రశ్న. కూటమి కి పెద్దదిక్కుగా చంద్రబాబు ప్రస్తుతానికి అన్నీతానై చూసుకుంటున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వంలో కలిసి పనిచేస్తామని పదేపదే చెబుతున్నారు.ఇంకో 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం సాగుతుందని చంద్రబాబే ముఖ్యమంత్రి అంటూ అసెంబ్లీ వేదికగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో అందరినీ ఆకర్షించాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి గా వుంటే నాకు ఒకే ఆయన కాకపోతే %ొ%అన్న ప్రశ్నలు వచ్చే విధంగా పవన్ వ్యాఖ్యలు వున్నాయన్న చర్చలు జరిగాయి.తాజాగా విశాఖలో చంద్రబాబు తోడల్లుడు దగ్గుపాటి రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చంద్రబాబు రిటైర్మెంట్ వ్యాఖ్యలు చేయడం, రిటైర్మెంట్ కు ఇప్పటినుంచే సిద్ధమవుతున్నానని నర్మగర్భంగా చెప్పడంతో తనయుడు లోకేష్ కు పార్టీ పగ్గాలతో పాటు ముఖ్యమంత్రి పీఠాన్ని ఎక్కిస్తారా%ొ% అన్న చర్చ మొదలైంది. 75ఏళ్ల చంద్రబాబు ఇప్పటికీ ఆరోగ్యంగా, ఫిట్‌గానే ఉన్నారు. అయితే..ఆయన మరెన్నో రోజులు రాజకీయాల్లో ఉండరని గత కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది. ఆయన తన తనయుడు లోకేష్‌కు పగ్గాలు అందిస్తారని, రాబోయే ఏడాది కానీ ఆ వచ్చే ఏడాది కానీ లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేస్తారని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే అది ఇప్పుడున్న పరిస్థితిలో కుదిరే అవకాశం లేదు.ఇప్పుడు ఉన్నది కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీకి స్వతహాగా మెజార్టీ వున్నా, అంతా జనసేన అధినేత పవన్ కనుసైగలలోనే నడుస్తోందన్న భావన వుంది.ఎన్నికల ముందే వీరంతా కూటమిగా ఏర్పడి పొత్తులు పెట్టుకుని ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ కూటమిలో కీలకమైన జనసేన శ్రేణులు అధినేత 'పవన్‌కళ్యాణ్'ను సిఎం చేయాలని ముఖ్యమంత్రి గా వున్నంత వరకూ ఒకే ఆ తరువాత పవన్ ముఖ్యమంత్రి అని జనసేన శ్రేణులు ఫిక్సై పోయాయి. ఇటీవల కాలంలో..లోకేష్‌ను డిప్యూటీ సిఎం చేయాలని కొందరు టిడిపి నేతలు బహిరంగంగా వ్యాఖ్యానించిన సమయంలోనే జనసేన నేతలూ తీవ్రంగా స్పందించారు. లోకేష్‌ను డిప్యూటీ సిఎం చేస్తే తమనేతను ముఖ్యమంత్రిని చేయాలని వారు పబ్లిక్ గానే డిమాండ్ చేశారు. ఇరు పార్టీల మధ్య తీవ్రంగా మాటల వాదనలు సాగాయి. దీంతో చంద్రబాబు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు.తెలుగుదేశం పరంగా చూస్తే లోకేష్ నెంబర్ టూ దానిని ఎవరూ కాదనలేరు. చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల కాలంలో పార్టీ పరంగా లోకేష్ కు స్వేచ్ఛ ఇస్తున్నారు. పార్టీలో చర్చలకు లోకేష్ నిర్ణయాలే కీలక మవుతున్నాయి. అయినా ఏదో లోటు %ొ% కూటమి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్ కు దక్కినంత ప్రాధాన్యం మంత్రిగా వున్నా లోకేష్ కు దక్కడంలేదన్న భావన టీడీపీ కార్యకర్తలలో వుంది. అలాంటిది ఏమీ లేదని లోకేషే సర్ధిచెప్పుకోడానికి ప్రయత్నిస్తున్నా.. పార్టీ నేతలను, శ్రేణులను సంతృప్తి పరచలేని పరిస్థితి. అయితే కొన్నిరోజుల క్రితం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ కు చంద్రబాబు బదులు లోకేష్ హాజరై కూటమి ప్రభుత్వం, పాలనాపర నిర్ణయాలను వివరించారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులనే ఆహ్వానించే ఆ కాంక్లేవ్ లో లోకేష్ పాల్గొనడం తెలుగుదేశం పార్టీ శ్రేణులలో జోష్ తెచ్చింది. చంద్రబాబు నాయుడు కావాలనే లోకేశ్ ను పంపారని, ఆయన ప్రాధాన్యత పెంచుతున్నారన్న చర్చ మొదలైంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో లోకేష్ కీలకంగా వ్యవహరించారు. టిక్కెట్ కోసం తన దగ్గరికి వచ్చిన వాళ్లను లోకేష్ ను కలవమన్నారంటేనే పార్టీలో ఆయన ప్రాధాన్యత అర్థంచేసుకోవాలి. లోకేష్ అనుయాయులకు ఏం ఎల్ సి టికెట్లకు దక్కటమూ వాస్తవమే అని అభ్యర్థుల జాబితా చూస్తే అర్థం అవుతుంది. లోకేష్ చేసిన




యువగళం పాదయాత్ర ఆయనకు సొంతంగా ప్రాధాన్యత పెంచింది. పార్టీ పరంగానూ పట్టుసాధించారు. యువగళానికి ముందు లోకేష్ , యువగళం తరువాత లోకేష్ అన్నట్టుగా ఆయనలో మార్పు వచ్చింది. ఇండియా టుడే కాంక్లేవ్ లో కూడా లోకేష్ అదే చెప్పుకొచ్చారు. యువగళం తన జీవితంలో రాజకీయంగా ఎన్నో పాఠాలు నేర్పిందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఉప ముఖ్యమంత్రి గా వున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళుతున్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విషయాల్లో ఆయన దూరంగా ఉంటున్నారు. మంచి పేరు వచ్చే విషయాల్లో ఆయన ముందుంటున్నారు. కొన్నింటికి ఆయన బాధ్యత తీసుకుంటూ..మరి కొన్ని విషయాల్లో తనకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు.తిరుపతి తొక్కిసలాట ఘటన సమయంలో పవన్ చేసిన వ్యాఖ్యలు, ప్రభుత్వం తరుపున తాను ప్రజలకు క్షమాపణ చెప్పడం, ముఖ్యమంత్రి తో కలిసి రాకుండా తానే ఒంటరిగా బాధితులను పరామర్శించడం పెద్ద చర్చకే దారితీశాయి.అంతకు ముందు రాష్ట్రంలో శాంతిభద్రతల విషయం బహిరంగ సభలోనే హోం మంత్రి అనిత పనితనాన్ని విమర్శించారు. చేతగాగపోతే తానే హోం శాఖ ను కూడా తీసుకుంటానని హెచ్చరించడం , పవన్ కళ్యాణ్ కు ప్రభుత్వం లో వున్న పవర్ ఏంటో తెలియపరుస్తోందంటూ చర్చోపచర్చలే సాగాయి. ఇలా అన్ని విషయాలలోనూ ఆచితూచి స్పందిస్తున్న పవన్ కళ్యాణ్ తన బలాన్ని , సొంత ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నారు. మరి లోకేష్ పరిస్థితి ఏంటి? ఇదే ప్రశ్న టీడీపీ శ్రేణుల మనస్సులలో పెరిగిపోతోంది.మరోవైపు చంద్రబాబు తరువాత ఏమి చేయాలి అన్నదానిపై ఇప్పటికే బీజేపీ, %ొ%జనసేనతో కలిసి ప్లాన్ వేసుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు రిటైర్ అయితే..అంత సాఫీగా లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి వచ్చే పరిస్థితి లేదు. కూటమిలో విభేదాలు వస్తే ప్రతిపక్ష వైసీపీ కి ఇటునుంచే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మరి ఈ పరిస్థితిలో లోకేష్ భవిష్యత్ విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న ఆలోచనలు ఆసక్తిగా మారాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక విషయంలో నడిచిన రచ్చ, పిఠాపురం టీడీపీ నేత వర్మ, జనసేన సీనియర్ నేత నాదేండ్ల మనోహర్ మధ్య చోటుచేసుకున్న మాటల యుద్ధం కూడా అనేక వాదనలకు దారితీసింది. ఇప్పుడు కనుక చంద్రబాబు రిటైర్ అయి లోకేష్ ను సిఎం చేయాలనుకుంటే..వెంటనే చేసుకోవచ్చు. కానీ..కూటమి నిలువునా చీలిపోతుంది. కూటమి చీలితే..ఆ దెబ్బ వచ్చే ఎన్నికల్లోనే కాకుండా మధ్యలో జరిగే స్థానిక ఎన్నికలో కూడా భారీగా ఉంటుంది. పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు మోసం చేశారని ప్రజలలో భావన వస్తే టీడీపీ కి మైనస్ గా మారుతుంది. అలాగని పవన్ చంద్రబాబు మోసం చేరారు అన్న అభిప్రాయం వస్తె అప్పటికే ఈ పొత్తు పట్ఎ విముఖంగా ఉన్న టిడిపి శ్రేణులు స్వైరవిహారం చేస్తాయి. సిఎం పదవిని చంద్రబాబు సగం రోజులు పవన్ సగం రోజులు పంచుకోవాలని డిమాండ్లు వచ్చాయి.. అయితే..జగన్ ను ఓడించడం ముఖ్యమని, ముందు అది చేద్దామని పవన్ సీట్ల విషయంలో తగ్గి, అధికారం వచ్చాక ఉపముఖ్యమంత్రి పదవితో సర్దుకున్న తీరు అందరూ మెచ్చుకునేలా చేసింది.అయితే..ఇవన్నీ ఊహాగానాలే అని, చంద్రబాబు ఇప్పట్లో రిటైర్ కారని, 2029 ఎన్నికల తరువాతే ఆయన రిటైర్ అవుతారని, అప్పటి వరకూ ఏమీ జరగదని కొందరు టిడిపి నేతలు అంటున్నారు. ఏదేమైనా భవిష్యత్ లో పవన్ వర్సెస్ లోకేష్ గా నడిచే రాజకీయాలు ఎటు దారితీస్తాయో చూడాలి.

# రాజకీయాల్లో ప్రబలుతున్న దురాచారం!



హైదరాబాద్,పదవీకాలం ముగిసేంత వరకు శాసన సభ్యుల అనర్హత పిటిషన్‌పై విచారణ ప్రక్రియ కొనసాగాలా? అలా అయితే ప్రజాస్వామ్య సూత్రాలు ఏం కావాలి? అన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ సూటి ప్రశ్న సహేతుకమైనది. ఇది నిజాయితీగా మనం అందరం చర్చించాల్సిన విషయం కూడా. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, వేరొక పార్టీ లోనికి మారిన సందర్భంలో వారిని అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పీకర్‌ను కోరారు. ఆయన సకాలంలో స్పందించకపోవడంతో న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. కోర్టు ఈ విషయంలో తగు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ని ఆదేశించింది. కానీ గడువు ప్రకటించకపోవడం తో స్పీకర్ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. కోర్టు పలుమార్లు ఒత్తిడి తెచ్చినా ఫలితం కానరాలేదు. ఇప్పుడు కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది.అధికారం కోసం, పదవులు దక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న దిగజారుడు పనులు పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థకు కళంకం తెచ్చిపెడుతున్నాయి. చట్టాలను చుట్టాలుగా చేసుకొని ప్రవర్తిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉన్నది. చట్టాలు అమలు అవుతున్న తీరు వివాదాస్పదం అవుతున్నది. న్యాయ స్థానాలలో తీర్పులు వెలువరించడంలో జరుగుతున్న, కాలాతీతం కారణంగా అమాయకులు బలవుతున్నారు. ఉదాహరణకు ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబు పదేళ్ల పాటు జైలులో క్రూర నిబంధాన్ని అనుభవించి నిర్దోషిగా విడుదల అయ్యాడు. తర్వాత అకాల మరణం పొందాడు. తాను పోగొట్టుకున్న జీవిత కాలాన్ని ఎవరు తిరిగి ఇవ్వగలరు? ఈ విషయం చాలా కాలంగా ప్రజా బాహుళ్యంలో చర్చనీయాంశంగా నలుగుతూనే ఉన్నది. ఇది వ్యవస్థలో ప్రమాదకర పరిణామం.

**నిస్సహాయ స్థితిలో ప్రజలు..**

కేంద్రంలో పి.వి.నరసింహారావు నాయకత్వంలోని (కాంగ్రెస్) ప్రభుత్వం డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి(జే.ఎం.ఎం ముడుపుల కేసు) ఐదేళ్ల కాలం ప్రభుత్వాన్ని కొనసాగించారన్న విషయం ఆనాడు పార్లమెంట్‌లో పెద్ద దుమారమే లేపింది. ఆ తర్వాతి కాలంలో మెజారిటీ శాసన సభ్యులు పార్టీ నుండి బయటకు వచ్చి, ఇంకొక పార్టీకి అనుబంధంగా కలిసిపోవడం సర్వసాధారణమైంది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం ఆ ప్రాతిపదికననే ఏర్పడింది. ఇలా ప్రభుత్వాలు పడిపోవడం, కొత్త ప్రభుత్వాలు అధికార పగ్గాలు చేపట్టడం చాలా రాష్ట్రాలలో జరిగింది. దీంతో అభ్యర్థి, సిద్ధాంతాలను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల పరిస్థితి గందరగోళంగా మారుతున్నది. ఎన్నికల్లో ఎవరు గెలిచినా, పదవీకాలం మొత్తం అవే విధానాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటారనే నమ్మకం లేకపోవడం కూడా ఓటు అమ్ముకోవడానికి ప్రజలకు ప్రేరణగా మారాయి. ఈ విషయంలో ఏ ముందడుగూ వేయలేని నిస్సహాయ పరిస్థితి గెలిపించిన ప్రజలది. రీ కాల్ ఓటు అధికారం ప్రజలకు లేకపోవడమే ఇందుకు కారణం. ఇది అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో ప్రజల దౌర్భాగ్య పరిస్థితి. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే.

**చట్టాలలో లొసుగులు వాడుకుంటూ..**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలే డబ్బులకై డిమాండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు రహస్యంగా ఉన్నది, ఇప్పుడు అంతా బహిరంగంగానే జరుగుతున్నది. దీనిని ఎవరు కూడా తప్పుగా పరిగణించడం లేదు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు రూపకల్పన చేసినా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో నీతి మంతులు, నిజాయితీ పరులు ఎవరైనా ఎన్నికలలో పోటీ చేయడం, గెలుపొందడం సాధ్య మయ్యే పని కూడా కాదు. ప్రచార ఆర్భాటపులకే కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది. అభ్యర్థికి సంబంధించి ఎన్నికల సంఘం విధించిన ఖర్చుల నిబంధనల ఉల్లంఘన యధేచ్చగా కొనసాగుతుంది. రాజకీయ పార్టీలు చేస్తున్న వాగ్దానాలు అమలు చేయలేకపోతే వారిని అనర్హులుగా ప్రకటించే పరిస్థితి లేదు. చట్టాలలో ఉన్న లొసుగులను, ముసుగులుగా వాడు కుంటూ సుదీర్ఘకాలం పబ్బం గడుపుకుంటున్నారు. అందు వలన రాజకీయ నాయకుల ఆటలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఒక్కసారి అధికారంలోకి వస్తే చాలు.. తరతరాలకు సరిపోను డబ్బు సంపాదించుకోవచ్చనే పేరాశ పెరిగిపోయింది. ఈ అవినీతి కారకలాపాలపై నియంత్రణ కోల్పోవడం ప్రస్తుత వ్యవస్థలో కనిపిస్తున్న అతిపెద్ద లోపం. ఒక్క మాటలో చెప్పాలంటే, నిజాయితీ, నైతిక విలువలు గల వారికి ఎన్నికలలో స్థానమే లేదు. ప్రజాసేవ అన్నది అపహాస్యమైన, చేతకాని వాడి మాటగా మిగిలింది. డబ్బు, కులం, గుండాగిరీ రాజకీయ నాయకులకు ఆభరణాలుగా మారాయి. ఈ సందర్భాలలో కేవలం ప్రజలను నిందించడం సరికాదు.

# మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

న్యూఢిల్లీ, యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జీఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

# మరో సెల్ఫ్ గోల్ !

హైదరాబాద్,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల గుజరాత్ లో పర్యటించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్జీవనం లక్ష్యంగా నాయకులు, అహ్మదాబాద్ లో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి పార్టీ నేతల సమావేశంలో పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 2027 ఎన్నికలలో గెలుపు కోసం ఇప్పటి నుంచే పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. అయితే ఆ సందర్భంగా ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకుల గురించి చేసిన ప్రకటన దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ముఖ్యంగా తెలంగాణలో మరింతగా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అయితే ఆ సంచలన ప్రకటన ఉద్దేశం అది కాదు,వేరే వుందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. దేశ రాజకీయాల్లో గుజరాత్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకత గురించి వేరే చెప్ప నక్కర లేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల స్వరాష్ట్రం గుజరాత్. అంతే కాదు, గుజరాత్ మోడల్ ను గొప్పగా చూపించే 2014లో బీజేపీ కేంద్రంలో తొలిసారి సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. అలాగే 30 ఏళ్లుగా గుజరాత్ అధికార పీఠం పై తిష్ట వేసుకు కూర్చుంది. మరో వంక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన ప్రవర్ధమానంగా దిగజరుతోంది. 2022 ఎన్నికల్లో కేవలం 17 అసెంబ్లీ స్థానాలను మాత్రమే గెలుచుకుంది. అందులో ఐదుగురు చేయి వదిలి పువ్వు పార్టీలో చేరారు. అయితే కొడితే ఏనుగు కుంభ స్థలాన్నే కొట్టాలనే నిర్ణయానికి వచ్చారో ఏమో తెలియదు కానీ, రాహుల్ గాంధీ 2027 ఎన్నికల్లో ఎలాగైనా,అధికారాన్ని చేజిక్కించుకోవాలనే సంకల్పంతో రెండేళ్ళు ముందుగానే రాష్ట్రంలో ఎన్నికల ప్రయాణం మొదలు పెట్టారు. అహ్మదాబాద్ లో ఏర్పటు చేసిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అయితే రాహుల్ వ్యూహం ఏమిటో, ఎందుకు అలా మాట్లాడారో ఏమో కానీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపడం పక్కన పెట్టి, కార్యకర్తలు నాయకులపైనే విరుచుకు పడ్డారు. కార్యకర్తలు, నాయకుల విశ్వసనీయతను ప్రశ్నించారు. సమావేశానికి హాజరైన వారిలో సగం మంది బీజేపీ కోవర్టులే అంటూ నింద మోపారు. బీజేపీ 'బీ టీమ్' గా ముద్ర వేశారు. అంతే కాదు, అలాంటి నమ్మక ద్రోహులను పార్టీ నుంచి ఏరి వేస్తామని హెచ్చరించారు.అయితే, రాహుల్ గాంధీ గుజరాత్ కాంగ్రెస్ క్యాడర్ ను ఉద్దేశించే' ఈ సంచలన వ్యాఖ్యలు చేశారో లేక మొత్తంగా దేశంలో ఇదే పరిస్థితి ఉందనేది ఆయన ఉద్దేశమో తెలియదు కానీ ఆయన ప్రకటన దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అంతే కాదు గుమ్మడి కాయల దొంగంటే బుజాలు తడుముకున్నట్లు కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా ముఖ్యమైన పదవుల్లో ఉన్న నాయకులు బుజాలు తడుముకుంటున్నారు. మరో వంక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొందరు మాత్రం రాహుల్ గాంధీ చేసిన హెచ్చరిక ఉద్దేశం ఏదైనా, పార్టీ పరిస్థితిని దేశ వ్యాప్తంగా మరింత దిగజార్చి వేస్తుందని అంటున్నారు. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల విషయం ఎలా ఉన్నా రాహుల్ ప్రకటనతో తెలంగాణలో మాత్రం ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్వసనీయతపైనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. నిజానికి రేవంత్ రెడ్డికి పూర్వాశ్రయంలో ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలతో అనుబంధం ఉన్న మాట నిజం. అందులో దాపరికం లేదు. నిజానికి ఆ నిజాన్ని ఆయనే స్వయంగా అనేక సందర్భాలో చెప్పుకున్నారు. అయినా అదంతా గతం, ఆ తర్వాత ఆయన చాలా దూరం ప్రయాణించారు. చాల చాల మజిలీలు మారారు. ఆర్ఎస్ఎస్ గణవేష మొదలు గాంధీ టోపీ వరకు చాలా వేషాలు వేశారు. పార్టీలు మారారు. చివరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయినా, ఆయన మూలాలు తెలిసే, రాహుల గాంధీ ఆయన్ను పీసీసీ అధ్యక్షుడిని చేశారు. పార్టీలో పుట్టి పెరిగిన వారిని కాదని ఆయన్ని ముఖ్యమంత్రిని చేశారు. అయినా ఇప్పుడు రాహుల్ ప్రకటనతో ఆయన పైనే అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. శీల పరీక్షకు నిలవ వలసి వస్తోంది. ఇటీవల కాలంలో ఆయన ఒకటి రెండు సందర్భాలలో బీజేపీ నాయకులతో వేదిక పంచుకున్నారు. తప్పుకాదు. కానీ, ఆ సమయంలో, పాత బంధాలను గుర్తు చేసుకుని మురిసి పోయారని ప్రత్యర్ధులు ఎత్తి చూపుతున్నారు. అలాగే కొంచెం ఎక్కువగా రాసుకు పూసుకు తిరిగినట్లు ఆరోపిస్తున్నారు. మరో వంక అటు కేంద్ర ప్రభుత్వంతో సన్నిహితంగా ఉంటున్నారనే నిందను రేవంత్ మోస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో, కాంగ్రెస్ అభ్యర్థి ఓడి పోతున్నారనే సంకేతాలు ఇచ్చారనే ఆరోపణ ఢిల్లీ చేరింది.

# సోము రూటులో మాజీ ఎంపీ...లక్కు చిక్కినట్లేనా ?



అమరావతి,బీజేపీలో టీడీపీ యాంటీ బ్యాచ్ గా ముద్రపడిన నేతలకు టీడీపీ కూటమిలో ప్రాధాన్యత దక్కుతోంది. దానికి కళ్ళెదుట కనిపించే ఉదాహరణ సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం. సోము ఇపుడు ఈ హోదాతో మరింత జోరు చేస్తారు అని చెప్పవచ్చు. అంతే కాదు ఆయనకు మంత్రి పదవి రెడీగా ఉందని ప్రచారం సైతం సాగుతోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం మీద కేంద్ర బీజేపీ పెద్దలు పట్టు సాధించారనడానికి సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ బెర్త్ కంఫర్మ్ కావడమే ఉదాహరణ అని అంటున్నారు. సోము వీర్రాజు విషయంలో చంద్రబాబు అభ్యంతరం కూడా పెద్దగా పెట్టలేకపోయిన సంగతిని గుర్తు చేస్తున్నారు.కేంద్రంతో ఏపీ ప్రభుత్వానికి అవసరాలు ఉండడంతో పాటు నిధుల విషయంలో కేంద్రం మీద ఆధారపడటం వల్ల కూడా బాబు ఏమీ చేయలేని పరిస్థితి ఉందని అంటున్నారు. దీంతో బీజేపీ ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారిని పార్టీ వాయిస్ ని బలంగా వినిపించే వారిని తీసుకుని వచ్చి పదవులు కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉందని అంటున్నారు.ఈ వరసలో సీనియర్ నేత అయిన సోముకు పదవి దక్కింది. దాంతో ఇపుడు మరో సీనియర్ నేత మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కూడా తొందరలోనే ఏదో ఒక కీలక పదవిని అందుకుంటారు అని అంటున్నారు. ఆయన కూడా బీజేపీ పెద్దలకు చాలా కావాల్సిన వారుగా ఉన్నారు.దాంతో బీజేపీ వీరి విషయంలో కచ్చితంగా కూటమి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి అయినా కీలక పదవులలో కూర్చోబెడుతుందని అంటున్నారు. అలా జీవీఎల్ కి కూడా రానున్న రోజులలో ఏపీ నుంచి ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు ఏదైనా కంఫర్మ్ చేయిస్తారా అన్న చర్చ సాగుతోంది. జీవీఎల్ మంచి వక్తగా ఉన్నారు. పార్టీ గురించి గట్టిగా ఆయన జనలోనూ మీడియాలోనూ ఉంచగలితే నేత.తెలుగు ఇంగ్లీష్ హిందీలలో ఆయనకు పట్టు ఉంది. ఆయనకు నిజానికి 2024 ఎన్నికల్లో విశాఖ ఎంపీ సీటు దక్కాల్సి ఉంది. కానీ అప్పటి రాజకీయ సమీకరణల వల్లనే అది సాధ్యపడలేదు. జీవీఎల్ ని విశాఖ వెళ్ళి పనిచేసుమని చెప్పిది కూడా బీజేపీ కేంద్ర పెద్దలే అని అంటారు.అటువంటిది జీవీఎల్ ఏ పదవి లేకుండా ఉంటే కేంద్ర పెద్దలు కూడా ఆగుతారా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. ఆయనను మంచి పొజిషన్ లో ఉంచే బాధ్యతను కేంద్ర పెద్దలు తీసుకుంటారు అన్న నమ్మక మయితే సోము వీర్రాజు పదవితో అందరిలో కలుగుతోందిట.అంతే కాదు మరో కీలక నేత రాయలసీమకు చెందిన విష్ణు వర్ధన్ రెడ్డికి కూడా ఎమ్మెల్సీ అవకాశం ఫ్యూచర్ లో రావచ్చు అని అంటున్నారు. ఆయనను కూడా రాయలసీమలో కీలక నేతగా బీజేపీ చూస్తోంది. ఆయన కూడా విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో ఉన్నారు.దాంతో ఆయన వర్గం కూడా తమ చాన్స్ ఎపుడో ఒకపుడు అని ఆలోచిస్తూ ఆశ పడుతోందిట. ఇక పీవీఎన్ మాధవ్ ని ఈ ఏడాది జూన్ నాటికి ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ గా నియమిస్తారు అని అంటున్నారు. ఆయనకు ఈ పదవి ఇవ్వడం ద్వారా బీసీలకు చేరువ కావడమే కాకుండా ఆరెస్సెస్ నేపథ్యం నుంచి ఉన్న వారికి పదవులు కట్టబెట్టడం అన్న సంప్రదాయాన్ని కంటిన్యూ చేస్తుందని అంటున్నారు.ఈ విధంగా చూస్తే బీజేపీలో యాంటీ టీడీపీ బ్యాచ్ కి పదవులు దక్కవు. ఇక వారు సైడ్ లైన్ లోనే అని అనుకున్న వారంతా ఖంగు తినేలా సోము వీర్రాజుకు పదవి దక్కడంతో బీజేపీలో ఎవరికి అయినా చాన్స్ రావచ్చు అని అంటున్నారు. కేంద్ర పెద్దలు ఏపీ మీద ఫుల్ ఫోకస్ పెట్టిన క్రమంలో పదవుల విషయంలో మొదటి నుంచి పార్టీ గొంతు వినిపించేవారికే అని అంటున్నారు.

# సన్నాల సాగుపై రైతుల ఆసక్తి



నిజామాబాద్, జిల్లాలో యాసంగి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. యాసంగిలో సన్న వరి వేయడంతో రైతులు సాగులో నిమగ్నమయ్యారు. దొడ్డురకాలకు డిమాండ్ లేకపోవడంతో సన్న రకాలపై రైతులు మొగ్గ చూపుతున్నారు. సన్నరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించడంతో ఇప్పుడు రైతులు వాటిని పండిస్తున్నారు. ప్రజలు కూడా ఇప్పుడు సన్నరకాలకు అలవాటు పడ్డారు. జిల్లాలో వరి ఎక్కువ సాగు చేయడం వల్ల రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తిప్పలు పడే పరిస్థితులు ఏర్పడ నున్నాయి. జిల్లాలో వర్ని, మోస్రా, చందూర్, కోటగిరి, రుద్రూర్ మండలాల పరిధిలో వరి సాగును ముందుగా చేశారు. ఈ నెలాఖరు నుంచి వరి కోతలను మొదలు పెట్టనున్నారు. ఈ మండలాల పరిధిలోని రైతులు ఇప్పటికే సూర్యాపేట, కర్నూల్, బళ్లారి వ్యాపారులతో ఒప్పందాలను చేసుకుం టున్నారు. వరికోతలు మొదలుపెట్టగానే వారికే ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా సన్నబియ్యం ధరలు అనూహ్యంగా పెరగడం, మార్కెట్లో డిమాండ్ పెరగడంతో రైతులు ఈ రకాలకు మొగ్గు చూపారు. దీంతో అమ్మకాల్లో పెద్దగా ఇబ్బందులు ఉంటవని భావిస్తున్నారు. గతేడాది నుంచి ఇదే పద్ధతి అవలంబిస్తున్నారు. రైతులు ఆరుతడి పంటలను సైతం ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. జిల్లాలో పంటల సాగు వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు వ్యవసాయ అధికారులు క్లస్టర్ల వారీగా క్రాప్ బుకింగ్‌ను చేస్తున్నారు. ప్రతి గ్రామ పరిధిలోకి వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి క్రాప్ బుకింగ్ యాప్ ద్వారా సర్వే నెంబర్‌లను నమోదు చేస్తున్నారు. సర్వే మ్యాప్‌లో రైతులు వేసిన పంటల వాస్తవ పరిస్థితిని గుర్తించి విస్తీర్ణాన్ని నమోదు చేస్తున్నారు. ఏయే పంటలు వేశారో వివరాలను నమోదు చేస్తున్నారు. వరితో పాటు ఏ పంటలు ఎక్కువగా వేశారో వాటిని నమోదు చేస్తున్నారు. పంటల మార్పిడికి రైతులు మొగ్గుచూపారా లేదా అనే అంశాలను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వివరాలను తెలుసుకుంటున్నారు. మొత్తం జిల్లాలో సాగైన పంటల విస్తీర్ణం, వాటి వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపించారు. జిల్లాలో సన్న రకాలు సాగుచేసిన రైతులతో రైస్ మిల్లర్‌లు కూడా ఒప్పందాలు చేసుకుంటున్నారు. తమ మిల్లులకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో రైతులు వేసిన పంటలను కొనుగోలు చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. జిల్లాలో పంటల సాగు మొదట తగ్గినా.. రైతులు ఆరుతడి పంటలను వేయడంతో సాగు పెరిగిందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. క్రాప్ బుకింగ్ ద్వారా పంటల వాస్తవ పరిస్థితిని నమోదు చేశామని తెలిపారు. వరి కొంతమేర తగ్గిన ఎర్రజొన్న, సజ్జ, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలు పెరిగాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే కొంతమేర పంటలు తగ్గినా ఎక్కువ మొత్తంలోనే సాగు కొనసాగించారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజులుగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న క్రాప్ బుకింగ్ వల్ల పంటల సాగు వాస్తవ పరిస్థితి బయటపడింది. గత సంవత్సరంకంటే లక్ష ఎకరాల వరకు వరి తగ్గుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది. వేసినా.. పంటల సాగు తగ్గలేదు. జిల్లాలో శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల ఆయకట్టుతో పాటు గుత్ప, అలీసాగర్, లక్ష్మి కాల్వల కింద వరి ఎక్కువగా సాగు చేశారు. వీటితో పాటు రామడుగు రిజర్వాయర్ కింద వరి వేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల ఆయకట్టులేని ప్రాంతాల్లో బోర్ల కింద వరిసాగు కొనసాగించారు. ప్రభుత్వం కొనుగోలు చేయకున్నా ధాన్యాన్ని అమ్ముకునేవిధంగా ఎక్కువ మొత్తంలో సన్న రకాలను వేశారు.

# అధికారంలో ఉన్నా...ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల వెంటే మనది నిరంతర పయనం



అమరావతి,అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటుందని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ వేడుకలు ఏపీ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలకు హాజరైన వైఎస్ జగన్.. మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ఇవాళ 15వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటోంది. ప్రజల కష్టాల నుంచి వైఎస్సార్‌సీపీ పుట్టింది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పోరాడుతోంది. ప్రతిపక్షంలో కూర్చోవడం మనకు కొత్త కాదు. అధికారంలో ఉన్నవాళ్లకు ఎప్పటికప్పుడు ధీటైన సమాధానమే ఇస్తున్నాం. ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటామని అన్నారు. జగన్ చెప్పాడంటే.. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఏర్పడింది. ఇవాళ ప్రజల్లోకి ధైర్యంగా కాలర్ ఎగరేసుకుని వెళ్లగలిగే స్థితిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుంది. 3-4 ఏళ్ల తర్వాత మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే అని రు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన ఆయన.. ఇవాళ వైఎస్సార్‌సీపీ చేపట్టిన ఫీజు పోరు గురించి ప్రస్తావించారు. ఈ వేడుకల్లో పార్టీ ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. ప్రజాభ్యుదయమే పరమావధిగా ఎదుగుతున్న వైఎస్సార్‌సీపీ సవాళ్లనే సోపానాలుగా మార్చుకుంది. ప్రజాసమస్యల పరిష్కారంపై మడమ తిప్పకుండా పోరాటాలు చేస్తోంది. మహానేత వైఎస్సార్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే రాజకీయాల్లో నైతిక విలువలను చాటిచెప్పిన వైఎస్ జగన్ 'నేను విన్నాను.. నేను ఉన్నానంటూ' ప్రజలకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేవుని దయ, ప్రజలందరి చల్లని దీవెనలతో నేడు 15వ ఏట అడుగుపెడుతున్నాం. కోట్లాది మంది ప్రజలు ఆకాంక్షల దిశగా అడుగులు వేసిన పార్టీగా వైసిపసి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రజల ఆశలకు ఒక రూపం ఇచ్చిన ఘనత పార్టీ సభ్యులదన్నారు. ఈ మూడేళ్ళలోనే.. మూడు దశబ్దాల అభ్యుదయం కన్పిస్తోందన్నారు. అధికారం కోసం కొట్లాడే రాజకీయం కాకుండా సేవ చేయడంలో పోటీ చూపిస్తోంది కాబట్టే ఇంత ప్రజాదరణ దక్కుతోంది అన్నారు. జగన్ పాలనలో సంక్షేమానికి గట్టి పునాది వేశాం. అది మన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని సజ్జల అన్నారు. ప్రతి కుటుంబం కుంగిపోతున్న తరుణంలో.. విద్యా, వైద్యం అందిస్తూ సమగ్ర మార్పునకు కృషి చేశారు. చదువు కొనాల్సిన అవసరం లేకుండా.. చదువుకునే పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రాజకీయంగా అన్ని వర్గాలకు సాధికారత తీసుకొచ్చాం. మహిళలకు నిజమైన సాధికారత దిశగా అడుగులు వేశామని సజ్జల పేర్కొన్నారు.మనకు ప్రత్యర్థులు ఎవరూ లేరు...ప్రజల్ని మోసం, దగా చేసే వారే ప్రజలకు ప్రత్యర్థులు. అటువంటి వారి కుయుక్తులకు చెక్ పెట్టాలి. మిగిలిన పార్టీలకు మనకు పొంతన లేదు. శాశ్వతంగా ప్రజల మన్ననలు పొందేలా నిలబడే పార్టీ మనది.ప్రజల జీవితంలో మమేకం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు' అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## గ్రూప్-2లో సత్తా చాటిని హర్షవర్ధన్

హైదరాబాద్,తెలంగాణ గ్రూప్ -2 పరీక్ష ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 600 మార్కులకు పరీక్షలు జరగ్గా.. నారు వెంకట హర్షవర్దన్ అనే విద్యార్థి 447.088 మార్కులతో తొలి ర్యాంకుతో మెరవగా.. వడ్లకొండ సచిన్ రెండో ర్యాంకు, బి. మనోహర్ రావు మూడో ర్యాంకులతో సత్తా చాటారు. టాప్- 31 ర్యాంకుల్లో అందరూ అబ్బాయిలే ఉండటం గమనార్హం.

# అందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు.. పంపిణీ ఎప్పటినుండంటే?



హైదరాబాద్,రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పాత, కొత్త కార్డుదారులకు అందరికీ స్మార్ట్ కార్డుల రూపంలో కొత్త రేషన్ కార్డులను అందజేయనుంది. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్డుకు ఒకవైపు ప్రభుత్వ లోగో, కుటుంబ పెద్ద వివరాలు, హోలోగ్రామ్, మరోవైపు కార్డుదారుడి పూర్తి చిరునామా, క్యూఆర్ కోడ్ ముద్రించనున్నారు. ఇందుకోసం పౌరసరఫరాల శాఖ టెండర్లను ఆహ్వానించింది. 25వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు టెండర్ల దాఖలుకు అవకాశం కల్పించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి కోటి, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారికి 20లక్షల చొప్పున మొత్తం 1.20 కోట్ల రేషన్ కార్డుల ముద్రణకు పౌరసరఫరాల శాఖ టెండర్లు పిలిచింది.రాష్ట్రంలో దాదాపు 90లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారిలో జిల్లాల వారిగా ప్రభుత్వం అర్హులను గుర్తించింది. వాస్తవానికి అర్హులైన వారికి ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1వ తేదీ నుంచి, మిగతా జిల్లాల్లో మార్చి 8వ తేదీ తరువాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డులు ఇవ్వనున్న నేపథ్యంలో కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు ఇవ్వనున్న స్మార్ట్ కార్డులో ముందువైపు తెలంగాణ ప్రభుత్వ లోగో, రేషన్‌కార్డు నంబర్, కుటుంబ పెద్ద పేరు, రేషన్ షాపు నంబర్, హోలోగ్రామ్, సంబంధిత అధికారి సంతకం ఉంటుంది. కార్డు వెనుక వైపు భాగంలో జిల్లా పేరు, మండలం, గ్రామం, క్యూ ఆర్ కోడ్, రేషన్ కార్డుదారుడి చిరునామా ఉంటుంది. రేషన్ షాపునకు వెళ్లి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే ఆ కుటుంబంలో రేషన్ అర్హుల వివరాలన్నీ వస్తాయని సమాచారం. ఈ విధానానికి సంబంధించి తెలంగాణ ఉన్నతాధికారుల బృందం రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, గుజరాత్ రాష్ట్రాల్లో గతేడాదే అధ్యయనం చేసింది.కొత్త కార్డుల ముద్రణ కోసం మంగళవారమే టెండర్లను పౌరసరఫరాల శాఖ ఆహ్వానించింది. కొత్తగా అందించనున్న రేషన్ కార్డులు గతంలో కంటే భిన్నంగా ఉండనున్నాయి. 760 మైక్రాన్స్ మందం, 85.4మి.మీ పొడవు, 54 మి.మీ వెడల్పు ఉండే పీవీసీ కార్డుపై రేషన్ కార్డు వివరాలను పొందుపర్చనున్నారు. దీని ప్రకారం.. ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డు ఉండనున్నట్లు తెలుస్తోంది.

# ఆ ముగ్గురు మళ్లీ కారెక్కడం ఖాయమా?




హైదరాబాద్,వాళ్ల టోన్ మారుతోంది. గులాబీ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్ కనిపిస్తోంది. కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యేలు..అప్పుడప్పుడు డిఫరెంట్ మ్యూజిక్ ప్లే చేస్తున్నారు. కొందరు కేసీఆర్ గ్రేట్ అంటుంటే..మరికొందరు అసలు తాము కాంగ్రెస్‌లో చేరలేదంటున్నారు.ఇంకొందరు అయితే ఓపెన్‌గానే రేవంత్ ప్రభుత్వ విధానాలను తప్పుబడుతున్నారు. అనర్హత గుబులతో పాటు..కాంగ్రెస్‌లో ఇమడలేక గులాబీ బాస్‌తో టచ్‌లోకి వెళ్తున్నారట. ఆ ఎమ్మెల్యేలు బ్యాక్ టు పెవిలియన్ అంటున్నారా? కాంగ్రెస్ పార్టీకి గులాబీ దళపతి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వబోతున్నారా.?తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికర ఇన్సిడెంట్స్ చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీలోని బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో ఉన్న గులాబీ బాస్ కేసీఆర్‌ను..పటాన్‌చెర్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కలిశారు. తన తమ్ముడి పెళ్లికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అయితే ఇన్విటేషన్ కార్డు ఇచ్చేందుకే కలిసినా గూడెం తిరిగి బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది.కారు గుర్తు మీద గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన గూడెం మహిపాల్‌రెడ్డికి పటాన్‌చెరులో పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదట. లోకల్ కాంగ్రెస్ లీడర్లను గూడెం అసలు పట్టించుకోవడం లేదట. కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న చర్చ జరుగుతోంది.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఫోటో పెట్టుకోలేదని లోకల్ కాంగ్రెస్ లీడర్లు ఆ మధ్య రచ్చ చేశారు. ఇంకా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోటోనే ఉందని హంగామా సృష్టించారు. గూడెం మాత్రం బరాబర్ కేసీఆర్ ఫోటో పెట్టుకుంటా అంటూ స్టేట్ మెంట్ ఇచ్చేశారు. అంతేకాదు వివాహాలు, విందు కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు పిచ్చాపాటిగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు హాట్ టాపిక్ అవుతున్నాయి.

త్వరలోనే కారు ఎక్కనున్న గూడెం?

ఏదో కాంగ్రెస్‌లో చేరాను కానీ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అంటున్నారట గూడెం. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ తీసుకొనే కార్యక్రమాలకు ఆయన డుమ్మా కొడుతున్నారు. కాంగ్రెస్ ఓ పార్టీనా అంటూ గూడెం చేసిన కామెంట్స్ కూడా దుమారం లేపుతున్నాయి. ఇలా ఆయన మనసు బీఆర్ఎస్ వైపు లాగుతోందన్న చర్చ జరుగుతోంది. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి తిరిగి కారు ఎక్కుతారని అంటున్నారు.ఆయనే కాదు మరొకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్నారట. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అయితే.. ఏకంగా తాను కాంగ్రెస్‌లో చేరలేదంటూ పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. ఆ మధ్య అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కనిపించారు. దీంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారన్న ప్రచారం జరిగింది. ఆయనకు లోకల్‌గా జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్యతో పొసగడం లేదట.

కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని బండ్ల అసహనం..

మొన్నటి ఎన్నికల్లో కృష్ణమోహన్‌రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు సరిత. బీఆర్ఎస్ నుంచి గెలిచిన కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుగా ఉందట వ్యవహారం. సేమ్ టైమ్ సుప్రీంకోర్టులో ఉన్న అనర్హత కేసు కూడా భయపెడుతోందట. కాంగ్రెస్ పెద్దల తీరుపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. చేరే వరకు ఎన్నో హామీలిచ్చి..ఇప్పుడు కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారట. దాంతో కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారన్న ప్రచారం జరుగుతోంది.మరో ఎమ్మెల్యే దానం నాగేందర్..ఆ పది మందిలో అందరి కంటే ముందే కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి కంటెస్ట్ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన రేవంత్ సర్కార్‌పై అసంతృప్తి రాగం వినిపిస్తున్నారు. హైడ్రా విషయంలో అయితే ఓపెన్‌గానే తన వైఖరేంటో చెప్తూ..కూల్చివేతలను అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేస్తున్నారు.రాజకీయ వర్గాల్లో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌పై దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని చెప్పారు దానం. అల్లు అర్జున్ అరెస్ట్‌ను కూడా ఖండించారు. కేసీఆర్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు దానం. కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న దానం తిరిగి బీఆర్ఎస్‌కు టచ్‌లోకి వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది.


కాంగ్రెస్‌లోనే ఉంటే టికెట్ కూడా దక్కదనే భయం..

సుప్రీంకోర్టు తీర్పు వస్తే ఫస్ట్ వేటు పడేది దానం మీదేనని అందరూ భావిస్తున్నారు. పైగా కాంగ్రెస్‌లోనే ఉంటే బైపోల్స్ వస్తే తనకు టికెట్ కూడా దక్కదని.. బీఆర్ఎస్‌లోకి వెళ్లడమే బెటర్ అనుకుంటున్నారట దానం. ఒకవేళ ఆయన వస్తానంటే బీఆర్ఎస్ చేర్చుకుంటుందా లేదా అన్నదే పెద్ద క్వశ్చన్‌గా మారింది.కాంగ్రెస్ పార్టీలోకి ఎంట్రీ అదుర్స్ అనిపించినా..కంటిన్యూ అవడం కష్టంగా ఉందట. ఓవైపు కాంగ్రెస్ పెద్దలు తమకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదన్న అసంతృప్తి, మరోవైపు అనర్హత గుబులు..ఇంకోవైపు నియోజకవర్గంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లతో పొసగక..ఏం చేయాలో అర్థం కావడం లేదట జంపింగ్ ఎమ్మెల్యేలకు. ఈ నేపథ్యంలోనే ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు తిరిగి కారు ఎక్కేందుకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.

కాంగ్రెస్ పార్టీకి కేసీఆర్ రిటర్న్ గిఫ్ట్?

మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడాక కాంగ్రెస్ గూటికి చేరారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో తన నియోజకవర్గానికి మంజూరు అయిన ఓ బ్రిడ్జికి కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు క్యాన్సిల్ చేయడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నారట. ఆయన కూడా తిరిగి తెలంగాణ భవన్ వైపు చూస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే గులాబీ బాస్ కాంగ్రెస్ పార్టీకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయమన్న ప్రచారం జరుగుతోంది. ఏం జరగబోతోందో చూడాలి మరి.

# త్రిభాషా విధానంపై మరోమారు అక్కసు



చెన్నై, జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రంపై తమిళనాడు సిఎం స్టాలిన్ మరోమారు అక్కసు వెళ్లగక్కారు. దీని అమలుపై కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు సర్కార్‌ల మధ్య కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశంపై డీఎంకే- భాజపా మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్ఈపీపై మరోసారి స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎమ్‌కే. స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

'కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రవేశ పెట్టిన ఎన్ఈపీ.. విద్యా విధానం కాదు. అది భాజపా విధానం. భారత్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశం వారికి లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా హిందీని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని విద్యా వృద్ధిని సమూలంగా నాశనం చేస్తుంది. సామాజిక న్యాయం అందించే రిజర్వేషన్లను ఎన్ఈపీ అంగీకరించదు' అని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న స్టాలిన్ ఆరోపించారు. 'ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల అభివృద్ధిని ఎన్ఈపీ వ్యతిరేకిస్తుంది. 3, 5 తరగతులకు పబ్లిక్ బోర్డు పరీక్షలు నిర్వహించి.. విద్యార్థుల వడపోతకు భాజపా ప్రయత్నిస్తోంది. వృత్తి విద్యా పేరుతో కుల విద్యను ప్రవేశపెడుతోంది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా.. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీ లేవనెత్తారు. తమిళనాడు అధికార పార్టీ డీఎంకే తీరుపై కేంద్రం మండిపడుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోందని.. భాషా పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారంటూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. మరోవైపు, లోక్‌సభ నియోజక వర్గాల పునర్విభజన అంశంపై కూడా ప్రతిపక్షాలు భగ్గుమంటున్నాయి. దీని ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని.. పార్లమెంట్‌లో సీట్ల సంఖ్య తగ్గుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com